www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
13.08.2024
సంపుటి:2 సంచిక:298

విశాల భారతి

తెలుగు దిన పత్రిక

కొరియా సంస్థలకు వరంగల్ స్వర్గధామం

- మెగా టెక్స్ టైల్ పార్క్ ను తీసుకురండి
- కొనసాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- శ్రీధర్ బాబుతో కలిసి దక్షిణ కొరియాలో టూర్
- పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ
- హైదరాబాద్ లో పెట్టుబడులకు ఓకే

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సోమవారం వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్కును కొరియన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా నిలిపారు. ఈ పర్యటనలో ఆయన వెంట రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు , అధికారుల బృందం ఉన్నారు. (కొరియా టెక్స్‌టైల్ ఇండస్ట్రీ) నిర్వహించిన బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో కొరియన్ టెక్స్‌టైల్స్ కంపెనీల నుండి మరిన్ని పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా #వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్క్‌ని పిచ్ చేసాము," అని తెలంగాణ సీఎంవో ద్వారా ఎక్స్ లో పోస్ట్‌లో తెలిపారు. యంగ్‌గోన్ చైర్మన్ కిహాక్ సంగ్, కోఫోటీ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ కిహాక్ సంగ్, 25 ప్రముఖ టెక్స్‌టైల్ కంపెనీల అగ్రనేతలు అద్భుతమైన ఉత్సాహంతో స్పందించారని ఆయన తెలిపారు."వరంగల్‌తోపాటు తెలంగాణలోని మిగిలిన ప్రాంతాలకు టెక్స్‌టైల్ రంగంలో మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. నా సహోద్యోగి, అధికారులు కలిసి త్వరితగతిన మూసివేతలకు , మైదానంలో చర్యలకు అన్ని అవకాశాలను అనుసరించడానికి ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తారు: అతను చెప్పాడు. ముఖ్యమంత్రి , అతని బృందం

..మిగతా 2 లో

సీతారామపై క్రెడిట్ వార్

- మాదంటే మాదంటూ లొల్లి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మాటల యుద్ధం
- తుమ్మల వర్సెస్ హరీశ్ రావు
- ఇది తమ ఘనతే అంటున్న బీఆర్ఎస్
- కేసీఆర్ విజయాలు కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటున్నారంటూ మండిపాటు

"భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమయింది. ఇప్పటికే ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ పంప్ హౌస్ నిర్మాణం పూర్తి కావడంతో ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించనున్నారు. తర్వాత రేవంత్ రెడ్డి బహిరంగసభలో ప్రసంగించనున్నారు.

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

2026 ఆగస్టు నాటికి సీతారామ ప్రాజెక్టు కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ చెబుతోంది. బిఆర్ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన సీతారామ ప్రాజెక్టు ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో పూర్తయ్యే దశకు చేరుకుందని మంత్రులు ప్రకటించారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ద్వారా పూర్తి ఆమోదం పొందామని.. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గోదావరి నది నుండి 67 టిఎంసిల నీరు అందుతుందని స్పష్టం చేస్తున్నరు. బీఆర్ఎస్ పాలనలో అసమర్థత, వృథా ఖర్చులు ఉన్నాయని, రీడిజైనింగ్ ముసుగులో ప్రాజెక్టు వ్యయాన్ని రూ.2,400 కోట్ల నుంచి రూ.18,000 కోట్లకు పెంచారని అంటున్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేస్తోందన్నారు.

కేసీఆర్ విజయాలను కాంగ్రెస్ తనవిగా చెప్పకుంటోందన్న హరీష్ రావు

సీతారామ ప్రాజెక్టు బీఆర్ఎస్ కష్టానికి ప్రతిఫలమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ సాధించిన విజయాలను మీవిగా చెప్పుకోవడానికి తాపత్రయం పడుతున్నారని మండిపడ్డారు. ఎనిమిది నెలల కాలంలో ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం మేం కృషి చేస్తుంటే ఇదే కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో కేసులు వేశారు... అప్పుడు బీఆర్ఎస్‌లో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్ రావు

..మిగతా 2 లో

ప్రజలందరూ అవయవదాన ప్రతిజ్ఞ చేయాలి

- అవయవదాన ప్రతిజ్ఞల కోసం క్యూఆర్ కోడ్ విడుదల
- రోడ్డురవాణా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్

..మిగతా 2 లో

కవితకు నో బెయిల్

- కేసీఆర్ ఆశలు ఆవిరి
- 5 నెలలుగా జైల్లో మగ్గుతున్న కేసీఆర్ కూతురు
- సిసోడియాకు బెయిల్ రావడంతో చిగురించిన ఆశలు
- బెయిల్ తీసుకొస్తామంటూ లాయర్ల దీమా
- కానీ మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నో
- 20 తారీఖు మీదే ఆశలు.. ఆరోజు రాకపోతే ఇక అంతే..

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

కవిత బెయిల్ ప్రాసెస్‌లో ఉందని వచ్చే వారంలో బెయిల్ వస్తుందని కేటీఆర్ అంచనాలు తలకిందులు అయ్యాయి. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయలేదు. సీబీఐ, ఈడీ వాదనలు విన్న తర్వాతనే నిర్ణయం ప్రకటిస్తామని వాటికి నోటీసులు జారీ చేసింది. మార్చి పదిహేనో తేదీ నుంచి జైల్లో ఉంటున్న ఎమ్మెల్సీ కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం నిరాకరించింది.

కవిత తరపున ముకుల్ రోహత్గీ వాదనలు

ఎమ్మెల్సీ కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. 5 నెలలుగా కవిత జైల్లో ఉన్నారని.. ఓ ప్రజాప్రతినిధిగా, మహిళ అయిన కవితను ఇంకెంత కాలం జైల్లో ఉంచుతారు అంటూ రోహత్గీ దర్యాప్తు సంస్థల తీరును ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటికే మనీష్ సిసోడియా, కేజ్రీవాల్ బెయిల్ పొందా రని కవిత కూడా బెయిల్‌కు అర్హురాలేనన్నారు. కేసు పెట్టిన ఈడీ, సీబీఐలకు తాము నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ గవాయి చెప్పారు.

దర్యాప్తు సంస్థల వాదనలు విన్న తర్వాతే మధ్యంతర బెయిల్‌పై నిర్ణయం

అయితే మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వండి అని కవిత లాయర్ రోహత్గీ ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు జస్టిస్ గవాయి

..మిగతా 2 లో

కిన్నెరసాని అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- వరల్డ్ బెస్ట్ కన్సల్టెన్సీ కి కిన్నెరసాని అభివృద్ధి పనులు
- పర్యాటక పటంలో ఖమ్మం జిల్లాను అద్భుతంగా తీర్చిదిద్దుతాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

..మిగతా 2 లో

జీవో 33పై వివరణ ఇవ్వండి

- గతేడాది హైకోర్టు వెలువరించిన తీర్పునకు భిన్నంగా ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

..మిగతా 2 లో

దేశంలో ఖనిజ సంపదకు లోటు లేదు

- అనుకున్నంతగా ఆ సామర్థ్యాన్ని అందిపుచ్చుకోవడం లేదు
- ఎన్ఎంఈటీ సంస్థ ద్వారా ఖనిజాల ఎక్స్‌ప్లొరేషన్లో ఏటేటా పురోగతి
- రాష్ట్రాలు ఎన్ఎంఈటీ నిధులను సద్వినియోగం చేసుకొవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

భారతదేశంలో ఖనిజ సంపదలకు ఎలాంటి లోటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కానీ ఇంతవరకు వివిధ కారణాలతో.. అనుకున్నంతగా ఆ సామర్థ్యాన్ని అందిపుచ్చుకోలేదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 2015లో ప్రధాని మోడీ నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్

..మిగతా 2 లో

దుమ్ము దులిపేస్తున్న హైడ్రా

- కబ్జా నిర్మాణాలపై గట్టి ఫోకస్
- అక్రమార్కులకు నిద్రలేకుండా చేస్తాం
- బఫర్ జోన్ లో నిర్మాణాలంటే వణికి పోవాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

హైదరాబాద్‌లో గత వారం రోజులుగా అక్రమ నిర్మాణాలను విస్తృతంగా కూల్చివేస్తున్నారు. చెరువుల బఫర్ జోన్లలో నిర్మిస్తున్న వాటిని..నాలాలుకబ్జా చేసిన వాటిని కూల్చివేస్తున్నారు. గతంలో గ్రేటర్ హైదరాబాద్ అధికారులే ఆ పని చేసేవారు. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా పేరుతో ప్రత్యేక వ్యవస్థను తీసుకు వచ్చారు. హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ . హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసి నిర్మాణాలను కూల్చి వేయడం.. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు దీన్ని ఏర్పాటు చేశారు. గత అసెంబ్లీ సమవేశాల్లో హైడ్రా చట్టం ఆమోదం

గత కొద్ది రోజులుగా ఆక్రమణలపై హైడ్రా అధికారులు విరుచుకుపడుతున్నారు. రాజేంద్రనగర్ పరిధి శివరాంపల్లిలో చెరువును ఆక్రమించిన ప్లాట్లు వేసి నిర్మాణాలు చేపట్టారు. వాటిని కూల్చి వేస్తున్నారు. గాజుల రామారం చింతలచెరువు బఫర్ జోన్‌లో 52అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్ లేఅవుట్‌లోని పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలను సైతం హైడ్రా సిబ్బంది తొలగించారు. పార్కు స్థలంలో పాన్, కిరాణ దుకాణాలు, మరుగుదొడ్లు నిర్వహిస్తున్నారు. తాజాగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి లో

..మిగతా 2 లో

కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏది

- పదేండ్లలో మేఘా సంస్థ ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చెయ్యలేదు.
- గత ప్రభుత్వ తప్పిదమైతే ఎందుకు ఎంక్వైరీ వేయట్లేదు
- త్వరలోనే మేఘా సంస్థ అవినీతిపై మరిన్ని వివరాలు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ముప్పలో ఉంది
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

..మిగతా 2 లో

సీతారామపై క్రెడిట్ వార్

మొదటిపేజీ తరువాయి

మాట మార్చారున్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం బీఆర్ఎస్ పార్టీ ఘనత కాదని తుమ్మలను గుండెల మీద చేయి వేసుకోని చెప్పాలని సవాల్ చేశారు. కేసీఆర్ లేకుండా ఉంటే అంత గొప్పగా సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగేది కాదని సీతారామ కేసీఆర్ కల.. ఇది ఆయన కృషి ఫలితం అని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ హయాంలోనే 90 శాతం ప్రాజెక్టు పని పూర్తి

బీఆర్ఎస్ హయాంలో 90 శాతం ప్రాజెక్టు పూర్తయిందని హరీష్ రావు లెక్కలు చూపించారు. పంపులు, మోటార్లు కూడా అప్పుడే పెట్టాం. సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగింది. ఇది అందరికీ తెలుసు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లు ప్రజలను నమ్మించడం పొరపాటన్నారు. మీ పరిపాలనలో నిర్మించినప్పుడు మీ ఘనతగా చెప్పుకుంటే మాకు అభ్యంతరం లేదు. ఇతరుల ఘనతను తమ ఘనతగా చెప్పుకునే దరిద్రం నుంచి బయటకు రావాలని హరీశ్‌రావు సలహా ఇచ్చారు. మొత్తంగా పదిహేనో తేదీన రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్టు మరింత రాజకీయ దుమారం రేగడం ఖాయంగా కనిపిస్తోంది.

ప్రజలందరూ అవయవదాన ప్రతిజ్ఞ చేయాలి

- **అవయవదాన ప్రతిజ్ఞల కోసం క్యూఆర్ కోడ్ విడుదల బిజెపి**
- **రోడ్డురవాణా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్**

ఎల్బీనగర్, విశాలభారతి: మన దేశంలో ఎవరైనా మరణించిన తర్వాత వారి దేహాలను ఖననం లేదా దహనం చేస్తుంటారని, అలా చేసేముందు వారి శరీరంలో ముఖ్యమైన అవయవాలు దానం చేస్తే మరో 8 ప్రాణాలు బతుకుతాయని అదనపు డీజీపీ, తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. మరణానంతరం తాను తన అవయవాలు దానం చేస్తున్నట్లు సోమవారం ప్రతిజ్ఞ చేస్తున్నానని, ప్రజలందరూ కూడా ఈ విషయంలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో అవవయదాన అవగాహన ప్రచారం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా ఆగస్టు 13వ తేదీని ప్రపంచ అవయవదాన దినోత్సవంగా చేసుకుంటారు. దీనిపై ఉన్న అపోహలను తొలగించి, మరింతమందిని ఈ దిశగా ప్రోత్సహించేందుకు, అవయవదానంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపడతారు. ప్రజలందరూ ముందడుగు వేసి, అవయవదాతలుగా మారాల్సిన అవసరం ఉందని అదనపు డీజీపీ వీసీ సజ్జనార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కామినేని ఆస్పత్రుల సీఓఓ గాయత్రీ కామినేని పాల్గొనారు.

కొరియా సంస్థలకు వరంగల్ స్వర్గధామం

మొదటిపేజీ తరువాయి

కొరియా యొక్క అతిపెద్ద పారిశ్రామిక సమ్మేళనాలలో ఒకటైన ఎల్ ఎస్ కార్ప్ యొక్క సీనియర్ నాయకత్వంతో కూడా చర్చలు జరిపారు. "మేము కొరియా యొక్క అతిపెద్ద పారిశ్రామిక సమ్మేళనాలలో ఒకటైన - LS కార్ప్‌తో విస్తృత సంభాషణలతో మా రోజును ప్రారంభించాము, ఇది గతంలో ఎల్జీ గ్రూప్‌లో భాగమైంది. నా మంత్రివర్గ సహచరుడు , అధికారులతో సహా నా బృందం, LS గ్రూప్ ఛైర్మన్ మిస్టర్ కూ జా యున్ , అతని సీనియర్ నాయకత్వాన్ని కలిశారు" అని రేవంత్ రెడ్డి ఎక్స్ లో లో మరో పోస్ట్‌లో తెలిపారు. "ఎలక్ట్రిక్ కేబుల్స్, గ్యాస్ , ఎనర్జీ, బ్యాటరీల కోసం #తెలంగాణలో తయారీ పెట్టుబడులతో సహా విస్తృత ప్రయోజనాలను మా చర్చలు కవర్ చేశాయి" అని ఆయన చెప్పారు. తన ఆహ్వానంపై ఎల్ఎస్ బృందం త్వరలో తెలంగాణను సందర్శిస్తుందని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం కంపెనీని పెట్టుబడిదారుగా రాష్ట్రానికి లాంఛనంగా స్వాగతించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు.

కిన్నెరసాని అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

కిన్నెరసాని అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అంతకుముందు ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కిన్నారిసాని నది ప్రాంతంలో పర్యటించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని బౌద్ధ మహాస్థూపాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నేలకొండపల్లిలోని భక్త రామదాసు ధ్యానమందిరం, బౌద్ధ మహాస్థూపాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. స్థానిక బౌద్ధ మహాస్థూపం విశేషాలను పురావస్తు శాఖ, పర్యటక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రీస్తుశకం రెండో శతాబ్దం నాటి ఈ స్థూపాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వెంటనే రోడ్‌మ్యాప్ తయారు చేసి డీపీఆర్‌ను సమర్పించాలని భట్టివిక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి పర్యటకులను నేలకొండపల్లి ఆకర్షిస్తోందని, ఇంకా ఎక్కువ మంది ఈ కేంద్రాలను సందర్శించేలా వసతులు మెరుగుపరచాలని నిర్ణయించారు. అనంతరం భక్తరామదాసు నివాస స్థలం, ధ్యాన మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ నూతనంగా నిర్మించనున్న ఆడిటోరియం నిర్మాణ పనులను మంత్రులు పరిశీలించారు.

కావ్యాల్లో, అనేక గ్రంథాల్లో కిన్నెరసాని ప్రస్తావన ఉందని గుర్తు చేశారు. చుట్టూ పచ్చని చెట్లు.. మధ్యలో విశాలమైన నీటి వనరు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కిన్నెరసాని ప్రాజెక్టు అన్ని రకాలుగా అవకాశం ఉంది అన్నారు. ఈ నేపథ్యంలోనే సంబంధిత ఇరిగేషన్, ఫారెస్ట్, విద్యుత్తు, పర్యాటక ఇతర సమన్వయంతో అభివృద్ధి చేస్తాం. వరల్డ్ బెస్ట్ ఒక కన్సల్టెన్సీ ని ఎంపిక చేసి కిన్నెరసాని ప్రాజెక్టు అభివృద్ధి పనులు అప్పగించే ఆలోచనలో ఉన్నాం.

అధికారులు ఖమ్మం జిల్లా ప్రాజెక్ట్ రిపోర్ట్ పంపితే కేంద్ర నిధులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తాం అన్నారు. పర్యాటక పటంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను అద్భుతంగా తీర్చిదిద్దుతాం అన్నారు.

కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏది

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో: రాష్ట్రంలో పదేండ్లలో మెఘా సంస్థ 56 ప్రాజెక్టులు టేకప్ చేసిందని, అయితే అందులో ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తిగా కంప్లీట్ చేయలేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ లో సోమవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ముప్పులో ఉందని, ఇలాంటి సమయంలో కొంతమంది ఆస్తాన గుత్తేదారుల జేబులు నింపేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపణలు చేశారు. రేవంత్ గతంలో ఆరోపించిన సంస్థలపై విజిలెన్స్ ఎందుకు వేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు సీఎం ఎందుకు వెనకడుగు వేస్తున్నారో సమాధానం చెప్పాలని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. సుంకిశాలపై ఎందుకు చర్యలు లేవని ఆయన నిలదీశారు. ఇది గత ప్రభుత్వ తప్పిదమైతే ఎంక్వైరీ ఎందుకు వేయడం లేదో సమాధానం చెప్పాలని ఏలేటి డిమాండ్ చేశారు. అదే కాంట్రాక్టర్ ను ఎందుకు కంటిన్యూ చేస్తున్నట్లని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రాజెక్టులు కుంగినా, కూలినా మెఘా సంస్థపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని మండిపడ్డారు. గతంలో రేవంత్ కోరినట్లుగానే ఆ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఏలేటి డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో మెఘా సంస్థ ఫండ్ ఇచ్చిందని ప్రశ్నించారు. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగబోయే ఎన్నికలకు మెఘా నిధులు ఇస్తుందన్న ఒప్పందంతోనే ఆ సంస్థపై చర్యలు తీసుకోవడం లేదని మహేశ్వర్ రెడ్డి అనుమానం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వాలు ఇలాగే కాంట్రాక్టర్ల గురించి ఆలోచించి ఉంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్ట్ ఉండేవా? అని వ్యాఖ్యానించారు. లక్షల కోట్ల ప్రాజెక్టులు మెఘా సంస్థకు ఇచ్చి నాణ్యత లేని పనులు ఎందుకు చేయిస్తున్నట్లని బీజేఎల్పీ నేత ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలకు కమీషన్ల కోసమే ఆ సంస్థను వెనుకేసుకొస్తున్నారని ఏలేటి చెప్పుకొచ్చారు. నాణ్యత పాటించని ప్రాజెక్టులపై ఎంక్వైరీ జరగాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. మెఘా సంస్థను బ్లాక్ లిస్ట్ పెట్టాలన్నారు. నాణ్యత లేని ప్రాజెక్టులను తిరిగి ఆ సంస్థ సొంత డబ్బుతో పునర్నిర్మించాలని పట్టుపట్టారు. సీఎం సొంత సెగ్మెంట్ కొండగల్ అభివృద్ధి పనులు మెఘా సంస్థకే ఇచ్చారని తమకు సమాచారం ఉందని ఆయన స్పష్టంచేశారు. దీనికి ఎలాంటి డీపీఆర్ లేదని, ఎన్వీరాన్ మెంట్, సీడబ్ల్యూసీ క్లియరెన్స్ కూడా లేదన్నారు. అలాంటిది ఆ సంస్థకు ఎలా కాంట్రాక్ట్స్ ఇస్తారని ఏలేటి ప్రశ్నించారు. కేరళలో నిర్మించిన ఒక ప్రాజెక్ట్ కి సంబంధించి మెఘా సంస్థకు కేంద్ర ప్రభుత్వం షోకాజ్ నోటీసు ఇచ్చిందన్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మేఘాకి షోకాజ్ నోటీస్ ఇచ్చిందని ఏలేటి చెప్పుకొచ్చారు. డిజైన్, వర్క్ లో లోపం ఉందని ఈ

లేఖలో కేంద్ర స్పష్టంచేసిందన్నారు. కేంద్రం షోకాజ్ నోటీసులు ఇస్తే.. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు షోకాజ్ నోటీసు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని ఏలేటి ప్రశ్నించారు. ఆ సంస్థపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. త్వరలోనే మెఘా సంస్థ అవినీతిపై మరిన్ని వివరాలు బయట పెడుతానని ఏలేటి స్పష్టంచేశారు. ఆ సంస్థ అక్రమాలపై హైకోర్టుకు, అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్తానని ఏలేటి తెలిపారు.

దేశంలో ఖనిజ సంపదకు లోటు లేదు

మొదటిపేజీ తరువాయి

(ఎన్ఎంఈటీ)ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. న్యూఢిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో సోమవారం జరిగిన 6వ నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఎక్స్‌అఫీషియో చైర్మన్ హోదాలో కిషన్ రెడ్డి మాట్లాడారు. భారతదేశంలో ఖనిజాల ఎక్స్‌ప్లొరేషన్ కు సంబంధించి భవిష్యత్తులో మరింత సానుకూల ముందడుగు వేయబోతున్నామని స్పష్టం చేశారు. ఎన్ఎంఈటీ సంస్థ ద్వారా ఖనిజాల ఎక్స్‌ప్లొరేషన్లో ఏటేటా పురోగతి సాధిస్తున్నామన్నారు. రాష్ట్రాలు ఎన్ఎంఈటీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. రానున్న రోజుల్లో దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు.. స్టార్టప్ లను ప్రోత్సహించడం, ప్రైవేట్ రంగానికి అవసరమైన సహకారాన్ని అందించడం వంటి ప్రణాళికలను సిద్ధం చేస్తూ ముందుకెళ్తున్నామన్నారు. సాంకేతికతకు పెద్దపీట వేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంపూర్ణ సహకారం అందించేందుకు కృషిచేస్తామన్నారు. సహకార సమాఖ్య విధానంలో అన్ని రాష్ట్రాలను కలుపుకుని ముందుకెళ్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్ఎంఈటీ ద్వారా చేపట్టిన వివిధ కార్యకలాపాలను, ప్రాజెక్టులను ఈ సందర్భంగా కేంద్రమంత్రి వివరించారు. నేషనల్ జియోసైన్స్ డేటా రిపాజిటరీ పోర్టల్ ద్వారా.. ఎక్స్‌ప్లొరేషన్ ద్వారా సాధించిన పురోగతిని అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో ఈ రంగంలో మరింత పురోగతి సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు.. కేంద్ర అటామిక్ ఎనర్జీ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ దూబే మాట్లాడుతూ.. దేశంలో ఖనిజాల సామర్థ్యాన్ని వెలికితీసేందుకు రాష్ట్రాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, పరస్పర సహకారంతో జాతి నిర్మాణానికి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ గనుల మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గనుల రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోందన్నారు. ఎన్ఎంఈటీ తరహాలో.. ఆంధ్రప్రదేశ్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ట్రస్ట్(మెఈఆర్ఐటీ) ను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఆఫ్ షోర్ మైనింగ్, క్రిటికల్ మినరల్స్ ఎక్స్‌ప్లొరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వెల్లడించారు. కాగా, ఏపీ తరహాలోనే మిగిలిన రాష్ట్రాలు ఇలాంటి ఆలోచనలతో ఎక్స్‌ప్లొరేషన్ కు ప్రోత్సాహాన్ని అందించాలని కిషన్ రెడ్డి సూచించారు.

కవితకు నో బెయిల్

మొదటిపేజీ తరువాయి

నిరాకరించారు. దర్యాప్తు సంస్థల అభిప్రాయాలను వెల్లడించిన తర్వాతే వాదనలు వింటామని అప్పటి వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేమన్నారు.తదుపరి విచారణను ఆగస్టు 20వ తేదీకి వాయిదా వేశారు. ఈ లోపు అఫిడవిట్ ఫైల్ చేయాలని ఈడీ, సీబీఐలకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ వారంలో బెయిల్ వస్తుందనుకున్న కేటీఆర్ కవిత ఆరోగ్యం బాగోలేదని మెడికల్ గ్రౌండ్స్ మీద అయినా బెయిల్ మంజూరు చేస్తారని బీఆర్ఎస్ వర్గాలు ఆశలు పెట్టుకున్నాయి. అయితే పిటిషన్ దాఖలు చేసిన వెంటనే దర్యాప్తు సంస్థల వాదనలు వినకుండా బెయిల్ మంజూరు చచేయడం కష్టం. అందుకే.. మధ్యంతర బెయిల్ కోసం కవిత లాయర్ పట్టుబట్టారు. కానీ ప్రయోజనం లేకపోయింది. కవిత మరో పదిరోజుల పాటు జైల్లో ఉండాల్సింది. ఒక వేళ దర్యాప్తు సంస్థలు కవితపై మరీ కఠిన వైఖరి కాకుండా కాస్త సాఫ్ట్ గా వ్యవహరిస్తే ఆమెకు బెయిల్ లభించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు బెయిల్ లభించింది. ఆయన పదిహేడు నెలల పాటు జైల్లో ఉన్నారు. ఈడీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు బెయిల్ లభించింది కానీ.. సీబీఐ కేసులో లభించలేదు. ఆ బెయిల్ కోసం ఆయన ప్రయత్నిస్తున్నారు. అప్రూవర్లుగా మారిన వారంతా బెయిల్ పొందారు. కానీ కవిత మాత్రం..దాదాపుగా ఐదు నెలలుగా జైల్లో ఉన్నారు.

దుమ్ముదులిపేస్తున్న హైడ్రా

మొదటిపేజీ తరువాయి

18 ఎకరాల చెరువు లో కబ్జా కు గురైన 5 ఎకరాలలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చేశారు. మజ్లిస్ ఎమ్మెల్యే అడ్డుకున్నా వదిలి పెట్టలేదు.

ఆక్రమణలపై విరుచుకుపడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కుపైగా ఉన్నాయి. నగరంలోని చెరువుల సంరక్షణను హైడ్రా ప్రధానంగా తీసుకుంటోంది. చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం ఆక్రమణలకు గురయ్యాయి. జీహెచ్ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు హైడ్రా పవర్ ఫుల్‌గా ఉంటుంది. భారీ హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, తాగు నీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణలోనూ ఈ విభాగం సేవలందిస్తుంది. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇప్పటికే హెచ్చరించారు.

చుండ్రు నుంచి ఉపశమనం ఎలా...

విశాల భారతి, హెల్త్ డేస్క్

డాండ్రఫ్ లేదా చుండ్రు. ఇది చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య. ఈ చుండ్రు సమస్య పోయినట్లే పోయి మళ్లీ మళ్లీ వస్తుంటుంది. డాండ్రఫ్ ముఖ్యంగా ఒక ఫంగస్ వల్ల వస్తుందనేది తెలిస్తే మీకు ఆశ్చర్యం కలగచ్చు. చుండ్రు దాదాపు మనందరి చర్మంపై సహజంగానే ఉంటుంది. కానీ, మనలో దాదాపు సగం మందికి ఇదొక సమస్యగా మారుతుంది. వారిలో కూడా మూడింట ఒక వంతులో ఈ సమస్య ఏ స్థాయికి చేరుతుందంటే, చుండ్రు వల్ల వారికి బయటకు వెళ్లాలంటేనే కష్టమైపోతుంది. చెప్పాలంటే డాండ్రఫ్ సమస్య అనేది చాలా మామూలు సమస్య. కానీ, పది మందిలో ఉన్నప్పుడు కొన్నిసార్లు ఇది మనల్ని సిగ్గుపడాల్సిన పరిస్థితిలో పడేస్తుంది.

డాండ్రఫ్‌కు భయపడాలా...

- చుండ్రు వల్ల బయట ఏవైనా కార్యక్రమాలకు వెళ్లడం, ఎవరినైనా కలవడం లాంటివి తగ్గించేశామని చాలా మంది చెబుతుంటారు. ఎందుకంటే చుండ్రు వల్ల వారికి అది ఇబ్బందిగా ఉంటుంది.
- కానీ, చుండ్రుకు అంతగా భయపడాల్సిన అవసరంలేదు. దీనిని వదిలించుకోడానికి కొన్ని ప్రభావవంతమైన పద్ధతులు ఉన్నాయి.
- మన వెంట్రుకల్లో డాండ్రఫ్‌కు ప్రధానంగా మాలాసిజియా గ్లోబోసా అనే ఫంగస్ కారణం అవుతుంది.
- మన చర్మం, వెంట్రుకల్లో సహజంగా ఉన్న నూనెను ఈ ఫంగస్ పీల్చేసుకుంటుంది. కానీ, అదే సమయంలో ఈ ఫంగస్ ఓలెయిక్ యాసిడ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాసిడ్ వల్ల మన తలపైన దురద పెట్టడం మొదలవుతుంది.
- ఈ ఫంగస్ కొంతమందిలో రోగనిరోధక స్పందనను కూడా అడ్డుకుంటుంది. దాంతో తలపైన చర్మం పొడిబారిపోయి పొక్కులు రావడం మొదలవుతుంది.

డాండ్రఫ్‌కు కారణం..

- డాండ్రఫ్ అనేది ఒక సాధారణ చర్మం స్థితి. మామూలుగా ముదురు రంగులో ఉండే చుండ్రు పొక్కులు జుట్టులో స్పష్టంగా కనిపిస్తాయి.
- ఈ సమస్య మరింత తీవ్రం అయితే, డాండ్రఫ్ భుజాలపై కూడా కనిపిస్తుంది.
- ఆ పరిస్థితిలో మనకు నెత్తిన పొడిబారినట్లు అనిపిస్తుంది. దురద కూడా ఉండవచ్చు.
- పరిశుభ్రంగా లేకపోవడం వల్ల చుండ్రు పెరగడం ఉండదు. అయితే, మీరు మీ జుట్టును శుభ్రంగా ఉంచుకోకపోతే డాండ్రఫ్ మరింత స్పష్టంగా కనిపిస్తుంది.
- ఒత్తిడి వల్ల, చలి వాతావరణంలో చుండ్రు వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది.

చుండ్రు నుంచి ఉపశమనం ఎలా...

సూర్యుడి నుంచి వచ్చే యూవీ కిరణాలు ఈ పరిస్థితిని నియంత్రించడానికి సాయం చేసినా, వాయు కాలుష్యం ఈ చుండ్రును మరింత ఘోరంగా మారుస్తుంది.ఇలాంటి సమయంలో చుండ్రు నుంచి ఉపశమనం పొందడానికి తలకు నూనె రాయడం అనేది అస్సలు మంచిది కాదు. మాలాసెజియా గ్లోబోసా అనే ఫంగస్ మన జుట్టు, చర్మంలో సహజంగా ఉన్న నూనెను పీల్చేస్తుంది. అందుకే తలకు పెట్టిన నూనెను కడిగేయడం, లేదా శుభ్రం చేసుకోవడం అనేది మరింత ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, కొన్ని రసాయనాల సాయంతో చుండ్రును వదిలించుకోవచ్చు. వీటిలో అత్యంత ప్రభావంతమైనది యాంటీఫంగల్ కెమికల్ మైకోనాజోల్, కెటోకానాజోల్. కొన్ని షాంపూల్లో కెటోకానాజోల్ ఉపయోగిస్తున్నారు. కానీ మైకోనాజోల్ మాత్రం ప్రస్తుతం స్కిన్ క్రీమ్‌లా అందుబాటులో ఉంది. అయితే, జంతువుల కోసం అందుబాటులో ఉన్న కొన్ని షాంపుల్లో మైకోనాజోల్ కెమికల్ ఉంటుంది.

యాంటీ ఫంగల్ షాంపూ...

అయితే, యాంటీ ఫంగల్ షాంపూల ప్రభావం కొంత కాలం తర్వాత మీకు తగ్గినట్లు అనిపించవచ్చు. అందుకే చుండ్రు వదిలించుకోడానికి మీరు అప్పుడప్పుడూ వేరే ప్రత్యామ్నాయాలు ఉపయోగించాల్సి ఉంటుంది. కోల్ టార్ షాంపూ చర్మం టర్నోవర్ ప్రక్రియను నెమ్మది చేస్తుంది. దీనితోపాటూ తలపై పొక్కులు రాకుండా ఉపశమనం పొందడానికి సాలిసిలిక్ యాసిడ్ ఉన్న షాంపూ ఉపయోగించవచ్చు. అయితే, జింక్ లేదా సెలేనియం ఉన్న షాంపూలు కూడా ఫంగస్‌ను అడ్డుకోవడానికి సాయం చేస్తాయి. పరిశోధకులు మాలాసెజియా జెనెటిక్ కోడ్‌ను సీక్వెన్స్ చేశారు. దీని సాయంతో ఈ ఫంగస్‌ను వదిలించుకోడానికి మరింత ప్రభావవంతమైన మందులను అభివృద్ధి చేస్తున్నారు. చుండ్రు తీవ్రంగా ఉంటే మనం ఏదైనా యాంటీ డాండ్రఫ్ షాంపూ ఉపయోగించడం అనేది అత్యంత సులభమైన, మంచి పద్ధతి. యాంటీ డాండ్రఫ్ షాంపూల్లో మనకు చాలా రకాల బ్రాండ్స్ లభిస్తాయి. ఈ కింది రసాయనాలు ఉన్న షాంపూలు ఉపయోగించి చుండ్రు వదిలించుకోవచ్చు.

జింక్ పైరీథియోన్
సాల్సిలిక్ యాసిడ్
సెలీనియం సల్ఫైడ్
కెటోకానాజోల్
కోల్ టార్

చుండ్రు సమస్య తీవ్రంగా ఉంటే దాదాపు ఒక నెల పాటు యాంటీడాండ్రఫ్ షాంపూ ఉపయోగించి చూడాలి.మీరు కావాలంటే ఒకటి కంటే ఎక్కువ యాంటీ డాండ్రఫ్ షాంపూలు ఉపయోగించి చూడవచ్చు. దాని వల్ల ఏ షాంపూ మీ చుండ్రు వదిలించడానికి బాగా పనిచేస్తోందో మీకు తెలుస్తుంది.

అనారోగ్యం పాలైన బాలరాజు కు బాల్య మిత్రుల చేయూత

మేడిపల్లి,విశాలభారతి:ఇటీవల పెరాలసిస్ తో అనారోగ్యం పాలై మంచాన పడి నడవలేని దీనస్థితి లో ఉన్న గూడూరు కు చెందిన అంకర్ల బాలరాజుకు తోటి బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు అంకర్ల బాలరాజు కు బాల్యమిత్రులు. కలర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రూప్ లోని మిత్రుల విరాళాలు ద్వారా సేకరించి ₹ 20000/ రూపాయల నగదు, మరియు ఒకరు నెలకు సరిపోయే బియ్యము, కిరాణ వస్తువులను బాలరాజ్ ఇంటికి వెళ్లి కలర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మిత్రులు అందజేశారు. విరాళాలు అందజేసిన మిత్రులకు బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుదినం తెలుగు దినపత్రిక ఎడిటర్ మంద స్వామి దాస్ గుజ్జ శ్రీనివాస్, సాదునేని శ్రీనివాస్, నిలం పురుషోత్తం వెంకటేష్, ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యలో మిలిగిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

- **తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్ కుమార్**



ఇబ్రహీంపట్నం,విశాలభారతి:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (శంషాబాద్) యాచారం లోని జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంఎసి , సిఇసి గ్రూపులలో మిగిలిన సీట్ల ఖాళీలను భర్తీ చేయడానికి కౌన్సిలింగ్ ను రేపు నిర్వహిస్తున్నామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాచారం మండలంలోని డేవిడ్ మెమోరియల్ కళాశాలలో ఉదయం 9 గంటలకు స్పాట్ అడ్మిషన్లు భర్తీ చేస్తున్నామని ఆయన తెలిపారు. పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించినవారు అర్హులని , వార్షిక ఆదాయం రూ . రెండు లక్షలకు పైగా ఉండకూడదని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అంతర్జాతీయ ప్రకృతి ఫిల్మ్ ఫెస్టివల్ కు ఓయూ లఘు చిత్రం

సికింద్రాబాద్, విశాలభారతి:యూజీసీ - సీఈసీ 16వ , అంతర్జాతీయ ప్రకృతి ఫిల్మ్ ఫెస్టివల్ కోసం జరిగిన లఘుచిత్ర పోటీల్లో ఓయూ ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ ఈఎమ్మార్సీ సత్తా చాటింది.ములుగు, భూపాలపల్లి జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లోని విద్యార్థుల స్థితిగతులపై ఈఎమ్మార్సీ డైరెక్టర్ పి. రఘుపతి రూపొందించిన లఘుచిత్రం " Reaching the Unreached"... అభివృద్ధి విభాగంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మానవహక్కుల విభాగంలోనూ సైటేషన్ కు ఎంపికైంది. యూజీసీ, సీఈసీ ఏటా పర్యావరణం, అభివృద్ధి, మానవహక్కులు, స్వచ్ఛ భారత్ విభాగాల్లో లఘుచిత్ర పోటీలు నిర్వహిస్తోంది. ఇందులో ఎంపికైన చిత్రాలను ఏటా నిర్వహించే ప్రకృతి అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ లో ప్రదర్శిస్తారు. విజేతలకు ప్రశంసాపత్రం, నగదు బహుమతి అందజేస్తారు. జనజీవనానికి దూరంగా అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గుత్తికోయ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే ఉద్దేశంతో ఓయూ జర్నలిజం విద్యార్థులు సంతోష్ , ఇస్రం , తన మిత్ర బృందంతో కలిసి ఏర్పాటు చేసిన ఏకోపాధ్యాయ భీం చిల్డ్రన్ హ్యాపినెస్ కేంద్రాలపై రఘుపతి లఘుచిత్రం రూపొందించటం అభినందనీయమని ఓయూ రిజిస్ట్రార్ పి. లక్ష్మీనారాయణ అన్నారు. ఈ అవార్డు దక్కటం ఓయూకు గర్వకారణమని, ఈఎమ్మార్సీ కి మరింత ఉత్సాహాన్నిస్తుందని తెలిపారు. ప్రతి రోజూ ఐదు నుంచి ఏడు కిలోమీటర్లు అటవీ ప్రాంతంలో ప్రయాణించి చిన్నారులకు విద్యతో పాటు బయటి సమాజాన్ని పరిచయం చేసేందుకు వాలంటీర్లు చేస్తున్న కృషిని ఈఎమ్మార్సీ డాక్యుమెంటరీగా మలచింది.ప్రకృతి అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ లో మొదటి సారి ఓయూ ఈఎమ్మార్సీకి అవార్డు దక్కటం గర్వకారణం. త్వరలో జరిగే అంతర్జాతయ ఫిల్మ్ ఫెస్టివల్ లో రఘుపతి ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా లఘుచిత్ర రూపకర్త రఘుపతిని ఓయూ ఇంఛార్జ్ ఉపకులపతి దానకిశోర్,ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, యూజీసీ డీన్ ప్రొ. జి. మల్లేశం అభినందించారు. ఇలాంటి లఘుచిత్రాలు మరిన్ని రూపొందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్యుమెంటరీ రూపకల్పనలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రఘుపతి కృతజ్ఞతలు తెలిపారు.

జీవో 33పై వివరణ ఇవ్వండి

- గతేడాది హైకోర్టు వెలువరించిన తీర్పునకు భిన్నంగా
- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:
రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. స్థానికతకు సంబంధించి మెడికల్, డెంటల్ కోర్సుల అడ్మిషన్ల నిబంధనలను సవరిస్తూ జులై 19న ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. గతేడాది ఇదే హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ప్రస్తుత నిబంధన ప్రకారం అడ్మిషన్కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలని నిబంధన తీసుకువచ్చారన్నారు. గతంలో 10వ తరగతి వరకు చదివి తల్లిదండ్రుల ఉద్యోగ, ఇతరత్రా ఇతర ప్రాంతాలకు వెళ్లిన సందర్భాల్లో ఇక్కడ శాశ్వత నివాసానికి సంబంధించి ఎమ్మార్వో ధ్రువీకరణ పత్రం సమర్పించాలని ఈ హైకోర్టు తీర్పు వెలువరించిందన్నారు. దాని ప్రకారం గతేడాది అడ్మిషన్లు జరిగాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల సవరణ వల్ల స్థానికులకే తీవ్ర నష్టం వాటిల్లుతోందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టు తెలిపారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి మంగళవారం చివరి రోజు అని అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదుల వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ప్రతివాదులైన వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ, ఎన్టీఏలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 14వ తేదీకి వాయిదా వేసింది. జీవో 33పై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.
మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 33పై ఇటీవలే బీఆర్ఎస్ నేతలు హరీశ్రావు, కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వులు 33 సంబంధించి తల్లిదండ్రులు, విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దని హరీశ్రావు పేర్కొన్నారు. వైద్యవిద్య కళాశాలల్లో అడ్మిషన్ల కోసం స్థానికత నిర్ధారించుకోడానికి ప్రభుత్వం కొత్త సమగ్ర విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యార్థులకు వైద్య సీట్లల్లో అన్యాయం చేస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. స్థానికత విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనుమానాస్పదంగా ఉందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 33 ప్రకారం నిర్దేశించిన స్థానికతలోని అంశాలు వేలితో విద్యార్థుల కళ్లను పొడిచినట్లే ఉన్నాయని విమర్శించారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడండి

- **కలెక్టర్ కు ప్రజావాణి లో వినతిపత్రం.**

మేడిపల్లి, విశాలభారతి:మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో బోడుప్పల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలములు అన్యకాంతం అవుతున్నాయని వినతిపత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ లో సర్వే. నెం63/2633 మరియు సర్వే.నెం 3, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ అక్రమ షెడ్లు, ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని మరియు బోడుప్పల్ కార్పొరేషన్ లో అక్రమ సెల్లార్లు మరియు అక్రమ షెడ్లు మరియు పక్స్ బోర్డ్ లో అక్రమ నిర్మాణంలో యదేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నాయని. ఈ నిర్మాణాల వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని. ప్రభుత్వ స్థలాలను కాపాడాలని జరుగుతున్న ఈ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- **సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 160 ఫిర్యాదులు**

ఇబ్రాహీంపట్నం, విశాలభారతి:ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగర కలాన్ సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 160 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను వింటూ జిల్లా కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్ , భూపాల్ రెడ్డిలతో కలిసి అర్జీలు స్వీకరించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

పారాషూట్ నాయకులు ఎమ్మెల్యే కృష్ణరావు పై ఆరోపణలు

కూకట్పల్లి, విశాలభారతి:30 ఏళ్ల ప్రజా జీవితంలో కూకట్పల్లి ప్రాంతంలో అణువణువు తెలిసిన వ్యక్తిగా ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎక్కడ,ఎన్నికల కోసం ఆరునెల్ల కిందట పారాషూట్ లా దిగి పార్టీ మారిన బండి రమేష్ ఎక్కడ అని కేపీహెచ్బీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గొర్తి రాజేష్ రాయ్ ధ్వజం ఎత్తారు. ఉనికి కోసం పాకులాడుతున్న వలస నాయకుడు బండి రమేష్,గల్లీ నాయకులు యుగంధర్ రెడ్డి, శివా చౌదరి పదే పదే ఎమ్మెల్యే పై బిఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేస్తూ ఫోటోలకు పోజులు ఇస్తున్నారన్నారు. కేపీహెచ్బి కలని ఏర్పడినప్పటి నుంచి కనీసం ఒక వార్డు స్థాయి కౌన్సిలర్ గానీ, కార్పొరేటర్ స్థాయి ఎన్నికల్లో డిపాజిట్ కూడా తెచ్చుకోలేని కాంగ్రెస్ పార్టీ మా పార్టీని విమర్శించడం సిగ్గు చేటన్నారు. గత 40 ఏళ్ల కాలంలో గానీ భవిష్యత్ ముప్పై ఏళ్ల కాలంలో గానీ చెప్పుకోదగ్గ ఓట్లను సాధించి ప్రజల మన్ననలు పొందితే బాగుండేదని అన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ నాయకులు ఇంకా పార్టీ కోసం పనిచేస్తుంటే కేవలం ఎన్నికల ముందు నిద్రలేచి నోట్ల కోసం పార్టీలు మారిన నాయకులే నేడు ఎగిరి ఎగిరి పడుతున్నారన్నారు.అభివృద్ధి అనేది రాష్ట్రంలో లేక నియోజకవర్గంలో నిరంతర ప్రక్రియగా సాగుతుంది.. అంతే గానీ 90శాతం అయిపోయాయి అంటే ఇంకా పనులే ఉండవు అనే అతి తెలివిని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు సుమారు 50ఏళ్లు దేశాన్ని అత్యధిక కాలం రాష్ట్రాన్ని పాలించారు, మరి ఏమైంది మీరు చేసిన అభివృద్ధి అని ప్రశ్నిస్తే తల ఎక్కడ పెట్టుకుంటారు. అని ప్రశ్నించారు.పెండింగ్ పనుల పూర్తి కోసం అధికారులను ప్రశ్నిస్తే ఓటమి పాలైన నాయకులు ఎందుకు ఉలికిపడుతున్నారని ఆయన మండిపడ్డారు.అధికారులతో లాలూచీ ఏమైనా కుదిరిందా ?..అని ప్రశ్నించారు.

నాయిబ్రాహ్మణ కార్పేరేషన్ తీర్మానాన్ని తక్షణమే చేర్చాలి

- **నాయిబ్రాహ్మణ కార్పేరేషనుకి వేయి కోట్లు కేటాయించాలి**

సిద్దిపేట, విశాల భారతి: పదాహారు బీసీ, ఎస్సీ , ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయిబ్రాహ్మణులను విస్మరించటం దురదృష్టకరమని ఆ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పదేళ్ల పాలనలో నాయి బ్రాహ్మణ సంక్షేమ నిధి 250 కోట్లు చొప్పున రెండు దశల్లో ప్రకటించి దశల వారిగా ఫెడరేషన్ను సొసైటీల ద్వార కొందరికి, వ్యక్తిగతంగా యాబైవేల చొప్పున కొందరికి ఇచ్చారని, వందల మంది గ్రామీణ క్షౌరవృత్తి వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇపించ్చారని తర్వాత ప్రవేశపెట్టిన బిసి బందు పథకంలో బాగంగ కూడా కొద్దిమందికి ఇచ్చారని అయితే ఇప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే కోవలో నాయిబ్రాహ్మణులకు పలు సంక్షేమ ఫలాలను అందించాలని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫెడరేషనును కార్పోరేషనుగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట విస్మరిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని యాదనరేందర్ హెచ్చరించారు.

పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్ శాంతికుమారి

- **మన సాంస్కృతిక వారసత్వం ప్రతిబింబించాలి**

విశాలభారతి,స్టేట్ బ్యూరో: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం గోల్కొండ కోటను సందర్శించారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మన సాంస్కృతిక వారసత్వం ప్రతిబింబించేలా సాంప్రదాయ దుస్తులలో కళాకారులు ఇచ్చే ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని సాంస్కృతిక శాఖ సంచాలకులు హరి కృష్ణ తెలిపారు. గుస్సాడి, కొమ్ము కోయ, లంబాడీ, దప్పులు, ఒగ్గు డొల్లు, కోలాటం, బోనాలు కోలాటం, బైండ్ల జమిడికల్, చిందు యక్షగానం, కర్రసాము, కూచిపూడి, భరతనాట్యం, పేర్ని వంటి వివిధ కళారూపాలకు చెందిన వెయ్యి మందికి పైగా కళాకారులు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శనలు ఇస్తారన్నారు. పిల్లలలో దేశభక్తి స్ఫూర్తిని నింపేందుకు వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు ఉప రాష్ట్రపతి.
ఏర్పాట్లపై సీఎస్ శాంతి కుమారి సమీక్ష

ఈ నెల 16వ తేదీన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను సీఎస్ ఆదేశించారు.
ఉప రాష్ట్రపతి ప్రయాణించే దారుల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖకు సీఎస్ సూచించారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టీజీఎస్పీడీసీఎల్ ఎండీని ఆదేశించారు. అదే విధంగా అగ్నిమాపక శాఖ విభాగం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, ఐ అండ్ పీఆర్ శాఖ స్పెషల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ఈఏపీసెట్ ఫైనల్ ఫేజ్ సీట్ల అలాట్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ఈఏపీసెట్ ఫైనల్ ఫేజ్ సీట్ల అలాట్ మెంట్ ప్రక్రియ పూర్తయింది. ఈ ఫేజ్ లో కొత్తగా 9,881 మందికి సీట్లు అలాట్ చేసినట్లు అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా మరో 16,981 మంది కాలేజీలను మార్చుకున్నట్లు వెల్లడించారు. మొత్తం 175 కాలేజీల్లో 86,943 సీట్లు ఉండగా, ఇప్పటి వరకూ 81,904 మందికి సీట్లు కేటాయించారు. మరో 5039 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వాటిన భర్తీ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఈడబ్ల్యూఎస్ కోటాలో మరో 6,460 మందికి సీట్లు అలాట్ అయినట్లు అధికారులు వెల్లడించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 15 లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని అధికారులు సూచించారు. తెలంగాణలోని 90 ఇంజినీరింగ్ కాలేజీల్లో వందశాతం అడ్మిషన్లు భర్తీ అయినట్లు అధికారులు స్పష్టంచేశారు. వీటిలో ఆరు ప్రభుత్వ యూనివర్సిటీలుండగా, మరో 84 ప్రైవేట్ కాలేజీలున్నాయి. రాష్ట్రంలోని 47 బ్రాంచుల్లో 94.20 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఇందులో కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ కోర్సుల్లో 61,587 సీట్లకు 60,362 సీట్లను ఫిల్ అయ్యాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ అనుబంధ బ్రాంచుల్లో 16,692 సీట్లకు 14,907 సీట్లు భర్తీ అయ్యాయి. సివిల్, మెకానికల్ బ్రాంచుల్లో 7458 సీట్లకు 5782 సీట్లు భర్తీకాగా, ఇతర కోర్సుల్లో 1206 సీట్లకు 853 సీట్లు నిండాయి.

సింగరేణి కార్మికుని కుటుంబానికి అందని పింఛన్

బెల్లంపల్లి విశాల భారతిబెల్లంపల్లి పట్టణంలో బుడిదిగడ్డ బస్తికి చెందిన పంజాల సరోజకు తన భర్త పంజాల మల్లయ్య మరణంతరం సింగరేణి నుండి అందవలసిన పింఛన్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ ఆమె భర్త పంజాల మల్లయ్య సింగరేణిలో మందమరి ఏరియాలో జనరల్ మజ్దూర్ గా పనిచేసాడని 4 సంవత్సరాలకు ముందు పదవి విరమణ పొందాడని రిటైర్మెంట్ తరువాత రెండు సంవత్సరాలకు తన భర్త మరణించాడు అని తన భర్త మరణాంతరం సింగరేణి నుండి రావలసిన ఫించన్ అందడం లేదని దానికి గల కారణం తెలుసుకోగా తన భర్త పని చేసిన మందమరి ఏరియా గనిలో ఇంటిపేరు పంజాల మల్లయ్యకు బదులుగా రంజాల మల్లయ్య అని తప్పుగా ఉండడం వలన పింఛన్ ఆగిపోయిందని అధికారులు తెలిపారు అని చెప్పింది. కావున దానికి సంబంధించిన అన్ని పత్రాలను వారు సిద్ధం చేశారని వాటిని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించి దానిని సరిచేసి ఇవ్వాలని ఆమె కోరారు.

బాలగంగాధర్ తిలక్ సేవలు చిరస్మరణీయం

- హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో బీజేపీ నాయకులు

కల్వకుర్తి, విశాల భారతి స్వతంత్ర సమరయోధులు బాల గంగాధర తిలక్ సేవలు చిరస్మరణీయమని నేటి యువత బాల గంగాధర తిలక్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని కల్వకుర్తి బిజెపి నాయకులు అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ ఆధ్వర్యంలో తిలక్ నగర్ కాలనీలో ఉన్న బాలగంగాధర్ తిలక్ విగ్రహాన్ని శుభ్రపరచి పూలమాలలో వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నీరుకంటి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో బాలగంగాధర్ పాత్ర మరువలేనిది అన్నారు. వినాయక మండపాల యువకులతో కలిసి దేశ స్వతంత్ర ఉద్యమంలో తన ప్రత్యేకమైన కార్యాచరణతో ఉద్యమాన్ని దేశంలో ఉధ్రూత లూగించడం గర్వకారణం అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఆగస్టు 15 తారీకు వరకు జాతీయ జెండా పండుగ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ రూపొందించింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బీసీ మోక్ష జిల్లా ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, బీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్ గౌడ్, బిజెపి నాయకులు, వివేకానంద, నరేష్ గౌడ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదు

- డెంగ్యూ మలేరియా పై గ్రామ ప్రజలకు అవగాహన
- జిల్లా మలేరియా అధికారి డాక్టర్.తుకారం రాథోడ్

ధర్పల్లి విశాల భారతి జిల్లా పాలనాధికారి, జిల్లా వైద్య శాఖ అధికారిని డాక్టర్.రాజశ్రీ ఆదేశానుసారం ధర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగిందని జిల్లా మలేరియా అధికారి డాక్టర్. తుకారం రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ.. గత నెల 22 తేదీ నుండి ఇప్పటివరకు గ్రామంలో 11 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. ఇంతగా డెంగ్యూ ప్రభలించడానికి, దోమలు పెరగడానికి కారణమయ్యే స్థలాలను సందర్శించి గ్రామంలో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఎక్కడైతే వారం రోజుల నుండి నీటి నిల్వ ఉన్న నీటి ట్యాంకుల్లో,కుండీల్లో, కొబ్బరి బొండాలు, రోళ్ళు,టైర్లు, కొబ్బరి చిప్పలు లో ఉన్న నీటిని పారబోసి అక్కడ స్ప్రే చేయించి దాబాలపై, నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించి శుభ్రంగా ఉండేలా చూసుకోవలాని దోమలు పెరగకుండా, దోమలు అరికట్టేందుకు గ్రామ ప్రజలకు,గ్రామ అభివృద్ధి కమిటీకి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి సెంటర్లను సందర్శించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నిల్వ ఉన్న నీటిలో లార్వా ఎలా పెరుగుతుందో చూయించి దానిని ఎలా నిర్మించాలో, దోమలు కుట్టకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఇంట్లో దోమతెర ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అనంతరం ఆరోగ్య ఉప కేంద్రం లో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్ సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వారిని పరీక్షించి ల్యాబ్ టెక్నీషియన్ చే రక్త నమోనలు సేకరించి తగిన మందులు ఇచ్చి దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదు అని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, డాక్టర్ మౌనిక, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్, సూపర్వైజర్ భూలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ స్వామి,ఏ ఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సౌదీ ఎడారిలో చిక్కుకుపోయిన నాందేవ్‌ను ఇండియాకు తీసుకురండి

- పిఓఇ కు వినతి పత్రం సమర్పించిన అనిల్ ఈరవత్రి

బాల్కొండ, విశాల భారతి అరేబియన్ ఎడారిలో సరైన వసతి, ఆహారం లేదని,ఆరోగ్యం క్షీణిస్తోందని తనను రక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రువ్వి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ అనే ఒంటెల కాపరి పంపిన వీడియో సోషల్ మీడియాలో సంచలనం రేపింది. కువైట్ కు ఇంటిపని (డొమెస్టిక్ హెల్పర్) వీసాపై తీసికెళ్ళి అక్రమంగా దేశ సరిహద్దులు దాటించి సౌదీ అరేబియా ఎడారిలో బలవంతంగా ఒంటెల కాపరిగా పనిచేయిస్తున్న విషయం ఈ వీడియోతో వెలుగులోకి వచ్చింది.కువైట్ లో ఉన్న తెలిసిన వ్యక్తి సహకారంతో ఢిల్లీ లోని సనా ఫెసిలిటేషన్ సెంటర్ అనే లైసెన్స్ రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా రాథోడ్ నాందేవ్ అక్టోబర్ 2023లో ఇంటిపని వీసాపై కువైట్ కు వెళ్ళాడు. కువైట్, సౌదీ అరేబియా సరిహద్దులోని ఎడారిలో చిక్కుకుపోయిన తన భర్తను రక్షించి ఇండియాకు తీసుకురావాలని రాథోడ్ నాందేవ్ భార్య లక్ష్మి హైదరాబాద్ లోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్ (పిఓఇ) అమిత్ కుమార్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఆమె వెంట తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్,టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ,వెల్లి ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్ ని కలిసి సమస్యను వివరించారు.

ఇది సుప్రీం కోర్టు తీర్పు కాదు.. భాజపా తీర్పు

- అంసా రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్

బాల్కొండ, విశాల భారతి దళితుల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలనే దురుద్దేశ్యంతో బీజేపీ ఎస్సీ వర్గీకరణ తుట్టేను మళ్లీ కదిపిందని అంసా రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ అన్నారు.సోమవారం ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ భీమ్‌గల్ మండల కేంద్రంలోని జె.బీ.ఎన్ గార్డెన్స్ లో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాలల మహా సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంసా రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది సుప్రీం కోర్టు తీర్పు కాదు మోడీ,అమిత్ షా,బీజేపీ పార్టీ ఇచ్చిన తీర్పు అని ఇది ముమ్మాటికీ బీజేపీ కుటిల రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. మాలలందరం ఐక్యంగా బీజేపీ పార్టీని తెలంగాణలో నామ రూపాలు లేకుండా చేస్తామని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు అలా వెలువడిందో లేదో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆఘమేఘాల మీద ఆర్డినెన్సు తీసుకొస్తాం అని అత్యుత్సాహం ప్రదర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. తెలంగాణలో ఉన్న 59 ఎస్సీ కులాల జనాభా లెక్కలు తీయాలని అన్నారు. రాబోయే రోజుల్లో మాలలను ఐక్యం చేసి మాల వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. అనంతరం పట్టణంలోని ముచ్కుర్ చౌరస్తా నుండి అంబెడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బట్టు అనిల్,డైడి సురేష్,మేకల శ్రీనివాస్, పర్స విజ్జేష్, బట్టు సునీల్,చిత్తరి ఆనంద్,భీమా రవీందర్, సంపత్,సీనియర్ దళిత నాయకులు పర్స ఆనంతరావు, సోమిడి దేవిదాస్, రమేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణ లేని పల్లె ప్రకృతి వనం

భీమదేవరపల్లి, విశాల భారతి మండల కేంద్రం లోని ముత్తరం గ్రామములో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ప్రస్తుతం సరైన నిర్వహణ లేక పిచ్చి మొక్కలు పెరిగి పోయాయి. ఆడుకునే వస్తువులు విరిగిపోయి నిరుపయోగంగా మారుతున్నాయి. కాగా గ్రామానికి దూరంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడంతో చిన్నారులు అంత దూరం వెళ్లలేక పోతున్నారు. సమయం చూసుకొని తల్లి దండ్రులతో కలిసి వెళ్తే అక్కడ ఎవరు ఉండరు. ఎటు చూసినా పిచ్చి మొక్కలు దర్శనం ఇస్తున్నాయి. పల్లె ప్రకృతి వనంలో పనుల నిర్వహణ ఇబ్బందిగా మారింది. చిన్నా రులు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన ఆటవస్తువులు విరిగి పోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. అధికారులు స్పందించి పిచ్చి మొక్కలను తొలగించి, ఆటవస్తువులను మరమ్మతులు చేపట్టి పల్లె ప్రకృతి వనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

జోరుగా కలప అక్రమ రవాణా

- పట్టించుకోనిఅధికారులు
- రెచ్చిపోతున్న అక్రమార్కులు

భీమదేవరపల్లి, విశాల భారతి మండలంలో కలప అక్రమ రవాణా జోరు సాగుతోంది. అనుమతులు లేకుండా వ్యాపారులు విచ్చలవిడిగా చెట్లను నరికేసి తరలించేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల అనుమతులు ఒకచోట.. చెట్లు నరికివేత మరోచోట జరుగుతుంది. చెట్లను నరికివేసిన తర్వాత కలపను సిద్ధం చేసి రాత్రివేళలో దర్జాగా తరలిస్తున్నారు. ఈ వ్యవహారం బహిరంగనే సాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. విలువైన చెట్లను నరికివేసి రాత్రి సమయంలో తరలిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి కలప అక్రమ రవాణా నిర్వహణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కొంతమంది అక్రమార్కులు పర్మిషన్ తీసుకున్న స్లిప్ పై వివరాలను ఎడిట్ చేస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నట్లు ఆరోపణ వ్యక్తం అవుతున్నాయి.

యువత మత్తు పదార్థాలకు దూరమవ్వాలి

వనపర్తి, విశాల భారతి:: యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా యువతకు కలెక్టర్ శుభాకంక్షలు తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని తెలిపారు. నషా ముక్త్ భారత్ కింద యువతను మాదక ద్రవ్యాల వినియోగం నుండి దూరంగా ఉంచేందుకు సమాజంలో అందరూ కృషి చేయాలని, యువత స్వయంగా సన్మార్గంలో నడిచే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. అడిషనల్ ఎస్పీ ప్రతిజ్ఞ చేయించగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు ప్రతిజ్ఞ చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, అడిషనల్ ఎస్పీ తేజావత రామదాసు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

- గతంలో జరిగిన అభివృద్ధి పనులపై ఆరా

వనపర్తి, విశాల భారతి:: వనపర్తి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో మంజూరు అయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా మున్సిపాలిటీ లలో టి .యు. ఎఫ్. ఐ.డి.సి., ఎస్ డి ఎఫ్ నిధులతో మంజూరు అయిన పనులు, ప్రస్తుతం పనుల పురోగతి పై మున్సిపల్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ తో సమీక్ష నిర్వహించారు. సి.సి. రోడ్లు, డ్రైన్ లు, రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పనులు ప్రారంభమైన వాటిని త్వరితగతిన పూర్తిచేసి టెండర్ పూర్తికాని వాటికి వారం రోజుల్లో టెండర్ పిలవాలని ఆదేశించారు. పనులు పెండింగ్ లో పెట్టవద్దని, అదే సమయంలో పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పబ్లిక్ హెల్త్ కార్యనిర్వహక ఇంజనీరు విజయ్ భాస్కర్ రెడ్డి, డి. ఈ లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, రోడ్లు భవనాల అధికారి పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ ఆశయాలను సాధిస్తాం

- రాంరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట, విశాలభారతి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, వారి ఆశయాలను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ హత్య గావింపబడిన స్థలం శ్రీపెరంబుదూరు నుండి ప్రారంభించబడిన రాజీవ్ జ్యోతి యాత్ర సోమవారం సూర్యాపేట చేరుకున్న సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ,కార్యకర్తలు రాజీవ్ జ్యోతి యాత్రికులకు దురాజ్ పల్లి వద్ద ఘన స్వాగతం పలికి, ఈనాడు కార్యాలయం వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించి, రాజీవ్ జ్యోతిని ప్రదర్శిస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంకోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన మహానీయుడని కొనియాడారు. రాజీవ్ జ్యోతి యాత్రలో పాల్గొంటున్న చెన్నై కార్పోరేటర్ శామ్యూల్ ఆధ్వర్యంలోని బృందం సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని వారి నివాసంలో కలిసి యాత్ర వివరాలు తెలియజేసి రాజీవ్ జ్యోతిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి రాజీవ్ జ్యోతి యాత్ర సభ్యులందరితో మాట్లాడి, శామ్యూల్ బృందాన్ని అభినందిస్తూ, వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ ఈ యాత్ర 10 రాష్ట్రాల గుండా దాదాపు 3000 కి.మీ.లు కొనసాగి న్యూఢిల్లీ లోని రాజీవ్ స్మారక స్థలం వీర్ భూమి కి చేరుకుని సర్వమత ప్రార్థనలు చేసిన అనంతరం ముగుస్తుందని అన్నారు. ఈ యాత్ర దేశ ప్రజలకు యువతకు స్ఫూర్తి దాయకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు బైరు శైలేందర్, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు

ఆర్మూర్, విశాల భారతి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నందిపేట్ మండల విద్యా వనరుల కేంద్రంలో సమగ్ర శిక్షలో గత కొన్ని రోజుల క్రితం పనిచేస్తూ మరణించిన ఉద్యోగులకు, వివిధ కారణాలచే ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు సోమవారం నివాళులు అర్పించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేనందున తక్కువ వేతనాలతో పాటు పని భారం పెరగడం, పెరిగిన నిత్య వసర ధరలకు కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశ నిస్పృహలకు లోనై గుండెపోటుతో సగటున ప్రతి నెలకు ఇద్దరు చొప్పున కొన్ని వందల మంది మరణించడం జరుగుతుంది.

పరిష్కరించవలసిన సమస్యలు

1.క్రమబద్ధీకరణ చేయాలి
2.తక్షణమే బేసిక్ పే (ఎం టీ ఎస్) అమలు చేయాలి.
3.ఆరోగ్య బీమా ఐదు లక్షలు, జీవిత బీమా 10 లక్షలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి పది లక్షల ప్రయోజనం కల్పించాలి అని అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో పై సమస్యలు పరిష్కరించని యెడల దశలవారీగా నిరసనలు తెలియజేసి సమ్మెకు పిలుపు ఇస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఐఆర్పిలు నగేష్ గౌడ్ సురేష్ ,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ఆర్మూర్, విశాల భారతి విద్యార్థులలో, యువతలో దేశభక్తి నింపి దేశ ఐక్యత చాటడం కోసం ప్రధానమంత్రి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగాలో భాగంగా సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో నందిపేట్ మండల కేంద్రంలో 1000 మంది యువత ,విద్యార్థులతో వివేకానంద చౌరస్తా నుండి మజీద్ వరకు ప్రధాన వీధుల గుండా జాతీయగీతాలతో , వందే మాతరం నినాదాలతో , దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ తిరంగా ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్ మాట్లాడుతూ ప్రతి యువత విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆలోచించాల్సిన అవసరం ఉందని.. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసే పని ఎవరు చేసినా యువతగా విద్యార్థులుగా ఖండించాల్సిన బాధ్యత మన పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమం బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నాగ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, బీజేవైఎం నందిపేట్ మండల అధ్యక్షులు అజిగిరి సాయినాథ్ , బీజేవైఎం నందిపేట్ మండల కన్వీనర్ కోహినూర్ అనిల్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వనపర్తి, విశాల భారతి:: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలు ప్రజావాణి పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి తనకు ప్రజల నుండి వచ్చిన 177 ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని వాటిని రెండు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదులు పరిష్కరించలేనివి ఉంటే అట్టి విషయాన్ని సదరు ఫిర్యాదుదారుకు లేఖ ద్వారా తెలియజేయాలని సూచించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయి. ఆగష్టు 20 నుండి ఎస్.ఎస్.ఆర్. ప్రారంభం అవుతుందని, ఓటరు నమోదుకు లేదా తొలగించేందుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిశీలించి పరిష్కరించాలని తహసిల్దార్లను వెబ్ ఎక్స్ ద్వారా ఆదేశించారు. అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ యం నగేష్, భూసేకరణ ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

- చెత్తాచెదారంతో దర్శనమిస్తున్న డ్రైనేజీలు
- అధికారుల తీరుపై ప్రజల మండిపాటు

భీమదేవరపల్లి విశాల భారతి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని మండలంలో పలు గ్రామాల్లో తూతూ మంత్రంగా నిర్వహించరాని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేరుకు మాత్రమే కార్యక్రమాలు నిర్వహించారని క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదని ప్రజలు బహిరంగనే విమర్శిస్తున్నారు. ఐదు రోజుల కార్యక్రమాలు అధికారులు కేవలం మొక్కలు నాటడంపై దృష్టి సారించారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి దోమలతో గ్రామస్తులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. డెంగ్యూ జ్వరాల తో రోగాల బారిన పడుతున్న కార్యదర్శులు ప్రత్యేక అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. పేరుకే కార్యదర్శి ఉన్న ప్రత్యేక అధికారి పాలన వల్లే గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశుభ్రతపై దృష్టి సాధించాలని ప్రజలు కోరుతున్నారు.

నూతన గ్రామపంచాయితీ ఏర్పాటు చేయాలి

- రూరల్ ఎమ్మెల్యేకు వినతి పత్రం

ఇందల్వాయి, విశాల భారతి ఇందల్వాయి మండలం రంజిత్ నాయక్ తండలోని గ్రామ పంచాయితీలో గల త్రియంబాక్‌పేట్ గ్రామంలో బిసి ముధీరాజ్ ప్రజలు నివసిస్తున్నారు. రంజిత్ నాయక్ తాండ గ్రామపంచాయితీ 100% ఎస్టీ కేటగిరి కావడం వల్ల త్రియంబక్‌పేట్ గ్రామంలోని బీసీ ప్రజలకి రిజర్వేషన్, అభివృద్ధి, రాజకీయంగా ఇలా చాలా విషయాలలో గ్రామానికి (త్రియంబక్‌పేట్) అన్యాయం జరుగుతుంది. అలాగే ప్రభుత్వం ద్వార వచ్చే నిధుల కూడా అందడం లేదనీ గ్రామ ప్రజాలు ఎమ్మెల్యే కు తెలియజేసారు. త్రియంబక్ పేట్ గ్రామనికి ప్రత్యేక నూతన గ్రామపంచాయితీ ఏర్పాటు చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్,చిన్న సాయిలు, పోతన్న, గంగ లస్మయ్య, పెద్ద బాలయ్య, సురేందర్, సాగర్, బాలకృష్ణ, గంగాదాసు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

వనపర్తి, విశాల భారతి:: ప్రజలు కట్టిన పన్నులు జనరల్ ఫండ్ గా జామ చేస్తారు కానీ అలాంటి జనరల్ ఫండ్ త్రాగునీటి అవసరాలకు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించాలి కానీ వనపర్తి మున్సిపాలిలో జనరల్ ఫండ్ దారి మల్లుతుందని గుర్తించిన ఐక్యవేదిక జిల్లా కలెక్టర్ కి పలు అంశాలు గుర్తించిన వాటిపై ఫిర్యాదు చేయడం జరిగింది. మిషన్ భగీరథ నీరు సరఫరా చేసే ఆర్డబ్ల్యూఎస్ లో మున్సిపల్ సిబ్బంది పనిచేయడం, ప్రజా ప్రతినిధులు కమీషనర్ ఇళ్లల్లో మున్సిపల్ సిబ్బందిని వాడుకోవడం చట్టవిరుద్ధమని, ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించిన ఇద్దరికీ రూ.10 లక్షలు మున్సిపాలిటీ నుండి కేటాయించడం చట్ట ప్రకారం సరైనదా..!! అని ప్రశ్నించారు. రామనుపాడు నుండి ప్రతిరోజూ నీరు సరఫరా అవుతున్నా ట్యాంకర్ల పేరుతో లక్షలు బిల్లులు చేసుకోవడం. లీకేజీల పేరుతో 15 ఫైనాన్స్ నుండి లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి సామాను తెప్పించి అవి ఉండగానే మళ్లీ చీటీల పేరుతో పలు షాపుల్లో సామాను తెప్పించుకున్నట్లు బిల్లులు చేసుకోవడం. ప్రతిరోజు నీరు వస్తున్నా బోర్ల పేరుతో మోటర్లు పేరుతో లక్షల లక్షలు బిల్లులు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ లో మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా చేస్తున్నా మున్సిపాలిటీ నుండి అధిక మొత్తంలో బిల్లులు పెట్టడం వెనక అవినీతి ఉందనేది సత్యం కనుక వెంటనే విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని అఖిలపక్ష ఐక్య వేదిక డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, తీన్మార్ మల్లన్న సంఘం జిల్లా ప్రెసిడెంట్ విజయ్ యాదవ్, బీ.జే.వై.ఎం టౌన్ ప్రెసిడెంట్ రవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే కరీంనగర్ డెయిరీ ధ్యేయం

- 193మంది పిల్లలకు స్కాలర్షిప్ ల పంపిణీ..
- పశుగ్రాసం పెంపకం కింద 25 మందికి నగదు పంపిణీ

చిగురుమామిడి, విశాల భారతి పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ నిరంతరం పనిచేస్తుందని హుస్నాబాద్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ చింతపుల నాగయ్య తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట, రేకొండ, బొమ్మనపల్లి, కొండాపూర్,ఉల్లంపల్లి,హుస్నాబాద్ మండలం రాములపల్లి,మహ్మదాపూర్ గ్రామాల్లోని కరీంనగర్ డేయిరీలో పాలు పోస్తున్న 193మంది పాల ఉత్పత్తిదారుల పిల్లలకు ఒక్కొక్కరికి 800 రూపాయల చొప్పున 1,54,400 రూపాయల నగదును పంపిణీ చేసినట్లు మేనేజర్ నాగయ్య వివరించారు. అడదూడల ప్రోత్సాహం కింద 94మంది పాడి రైతులకు ఒక్కొక్కరికి 500 చొప్పున 47వేల రూపాయల నగదును, పశుగ్రాసం పెంచే 25మంది రైతులకు ఒక్కొక్కరికి 3వేల రూపాయల చొప్పున 75వేల రూపాయలను కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు. పాలఉత్పత్తిదారులు పశువులకు ఇన్సూరెన్స్ చేయించాలనుకుంటే 4వందలకు 15వేలు, 5వందలకు 20వేలు, 6వందలకు 25వేల ఇన్సూరెన్స్ వస్తుందని మేనేజర్ నాగయ్య వివరించారు. వీటితోపాటు పాల ఉత్పత్తిదారులకు కల్యాణమస్తు, పాడి రైతు భరోసా, విద్యార్థులకు స్కాలర్షిప్స్, పాల నిధి,పాడి రైతు సంక్షేమ నిధి, విద్యా ప్రోత్సాహకాలు, పాలకేంద్రం భావన నిర్మాణానికి చేయూత, పాడి రైతు దాహన సంస్కారాలకు చేయూత తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇతర డెయిరీలకు కరీంనగర్ డెయిరీ ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి రెడ్డి,సూపర్వైజర్ సీతారవి, వివిధ గ్రామాల పాల కేంద్రాల అధ్యక్షులు తాగూర్ నరేందర్ సింగ్, కంది శంకర్, రవీందర్ రెడ్డి,రవీందర్, రాజు,రాజిరెడ్డి,తిరుపతి రెడ్డి, పాల ఉత్పత్తిదారులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జాతీయ భావంతో జీవించాలి

చింతపల్లి, విశాల భారతి హర్ ఘర్ తీరంగ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు జాతీయవాదులు హిందుత్వవాదులు యువకులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు మాట్లాడుతూ భారతదేశంలో నివసించే ప్రతి ఒక్క పౌరుడు జాతీయ భావంతో జీవించాలి అని అన్నారు. ప్రతి ఒక్కరం ఈ 77వ స్వాతంత్ర ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ప్రతి ఇంటి పైన జాతీయ జెండా స్వచ్ఛందంగా ఎగురవేయాలని వారు సూచించారు. పార్టీ కుల మత లకు అతీతంగా ప్రతి ఒక్కరు ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కుకుడ రామకృష్ణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, ఓబీసీ మోర్చా కార్యదర్శి వెన్నం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరి పొలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

చింతపల్లి, విశాల భారతి చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపురం తండా శివారులో హైవే పక్కన ఉన్న కేతావత్ చంద్రు తండ్రి రెడ్యా వ్యవసాయ వరి పొలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. ఎస్సై బి యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం మృతుడి వయస్సు 25 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయసు కలిగిన మగ వ్యక్తి ఎలాంటి గాయాలు లేకుండా వరి పొలంలో చనిపోయి ఉన్నాడు. మరణించిన వ్యక్తి కుడి చేతి పైన యాదవ్ జి అని టాటూ వుంది. ప్రశాంతపురితండా గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ అయినా కేతావత్ లచ్చిరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యక్తి గురించి వివరాలు తెలిసిన వాళ్ళు సంప్రదించవలసిన చిరునామా చింతపల్లి ఎస్సై బి. యాదయ్య 8712670230, సిఐ ఏ. నవీన్ కుమార్ నాంపల్లి 8712670156 ఈ నెంబర్లకు సంప్రదించగలరు.

మరణించిన సమగ్రశిక్షా ఉద్యోగులకు ఘన నివాళి

మునుగోడు, విశాల భారతి మునుగోడులోని మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆదేశాల మేరకు విద్యా వ్యవస్థ అభివృద్ధికి పాటుపడి విధి నిర్వహణలో వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. విద్యా వ్యవస్థ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తూన్నప్పటికీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేనందున తక్కువ వేతనాలతో పాటు పని తీవ్రత పెరగడం పెరిగిన నిత్యవసర ధరలకు కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశ నిస్పృహలకు లోనై గుండె పోటుతో సగటున రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలకు ఇద్దరు చొప్పున వందలాది మంది మరణించారు. ఇటీవల నల్గొండ జిల్లా వ్యాప్తంగా గోవింద్ CRP త్రిపురారమ్ మండలం పీరయ్య మెసెంజర్, నాంపల్లి మండలం గోలి వర ప్రసాద్ సీ.సీ.ఓ DEO ఆఫీస్ నల్గొండ టీ. రోజారాణి పీ.టి.ఐ. చిట్యాల మండలం స్మరిస్తూ ఘనంగా నివాళి అర్పించారు.

ఈ సంధర్భంగా

1.సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలి.
2.తక్షణమే బేసిక్ పే (MTS) అమలు చేయాలి.
3.ఆరోగ్య బీమా ఐదు లక్షలు, జీవిత బీమా 10 లక్షలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి పది లక్షల ప్రయోజనం కల్పించాలి.
4.ఇప్పటి వరకు మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగుల కుటుంబాలకు తక్షణమే 10 లక్షల ఎక్స్ గ్రెషియ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో పై సమస్యలు పరిష్కరించని యెడల దశలవారీగా నిరసనలు తెలియజేసి సమ్మెకు పిలుపు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందపాక నాగరాజు, సీసీఓ ల సంఘం జిల్లా కోశాధికారి జే.చంద్ర మౌళి, ఏం.ఐ.ఎస్ వి.దివ్య శ్రీ ,జిల్లా నాయకులు జీడిమడ్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి బంద్ కు పిలుపు

బెల్లంపల్లి, విశాల భారతి బంగ్లాదేశ్లో హిందువులు, హిందూ దేవాలయాలపై దాడులను నిరసిస్తూ మంగళవారం హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ బంద్కు పిలుపునిచ్చారు. ఈ బంద్ లో వ్యాపారవేత్తలు, చిరు వ్యాపారులు, హోటల్ యజమానులు, ఆటో డ్రైవర్లు, ఓనర్లు, విద్యాసంస్థలు, కుల సంఘాల నాయకులు ప్రతిఒక్కరూ పాల్గొని సంఘీభావం తెలపాలని వారు కోరారు. బంద్ విజయవంతం చేసి హిందువుల ఐకృతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు కోడి రమేష్, హిందూ ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట నుండి పొట్లపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- కేంద్రమంత్రి బండి సంజయ్ కి వినతి

చిగురుమామిడి, విశాల భారతి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామం నుండి పొట్టపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ నవాబుపేట గ్రామస్తులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నవాబుపేట నుండి పొట్లపల్లి గ్రామానికి దాదాపు నాలుగు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పొట్లపల్లి స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి తక్కువ సమయంలో చేరుకునే అవకాశం ఉందని వారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి వివరించారు. నవాబుపేట నుండి పొట్లపల్లి వెళ్లే రోడ్డు సరిగా లేనందున భక్తులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కేంద్రమంత్రికి వివరించారు.ఈ కార్యక్రమంలో గుళ్ల కనకయ్య,గుల్ల కిష్టయ్య,గుళ్ల రాజు ,గుళ్ల బాలయ్య,గుల్ల వెంకటేష్,ఎన్నం సంతోష్,గూళ్ల రవి,తదితరులు ఉన్నారు.

రేణుకను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల విశాల భారతి దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ్మ సతీమణి మేకపోతుల రేణుక ఇటీవల గత నాలుగు రోజుల క్రితం బైక్ పై నుండి జారి పడి గాయాలు (కాలు, చేయి ఫ్రాక్చర్) కాగా సోమవారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, తీగల దయాకర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు బస్వ మల్లేష్ గౌడ్, ఏల సుందర్, గౌడ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మండల యూత్ ఉపాధ్యక్షులు జోగు సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ లో క్యాండిల్ ర్యాలీ

బాల్కొండ, విశాల భారతి బంగ్లాదేశ్ లో హిందువులపై,హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా భీమ్‌గల్ పట్టణంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బడా భీంగల్ చౌరస్తా నుండి సుదర్శన్ టాకిస్ వరకు కొనసాగింది. బాంగ్లాదేశ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హిందువులపై,హిందూ దేవాలయాలపై దాడులు అరికట్టాలని అన్నారు. అలాగే మంగళవారం భీమ్‌గల్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామిని దర్శించుకున్న వరంగల్ సిపి

భీమదేవరపల్లి, విశాల భారతి మండలంలోని కొత్తకొండ గ్రామంలోని ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని సోమవారం సాయంత్రం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. అంతకుముందు సీపీ ని అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అక్రిడేషన్ల విషయంలో
హైకోర్టు తీసుకున్న నిర్ణయం హర్షనీయం

సూర్యాపేట, విశాలభారతి: కోదాడ పట్టణంలోని మీడియా మిత్రుల సమావేశంలో గడ్డం అంజి మాట్లాడుతూ పెద్ద పత్రికలు పెద్ద మీడియాతో పాటు చిన్న పత్రికలను గుర్తించకుండా 2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం జీవో 239 ప్రకారంగా ఏబిసిడి వర్గీకరణ ప్రకారంగా కొనసాగించడం అనేది సరైన విధానం కాదని హైకోర్టు ఇచ్చిన అన్ని పత్రికలను సమానంగా గుర్తించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుకు గడ్డం అంజి వ్యక్తం చేశారు. అసలే జర్నలిస్టులు ఎలాంటి వేతనాలు రాబడి లేకుండా ప్రజలకు ప్రభుత్వాలకు ఉచిత సేవ చేస్తున్న నేపథ్యాన్ని యాదగిరి గుర్తు చేశారు. చిన్న మీడియా పెద్ద మీడియా అని తేడా లేకుండా అన్ని పత్రికల ద్వారా సేవలు పొందుతున్న ప్రభుత్వాలు కొంతమందికి మాత్రమే కొమ్ము కాయడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటి నిర్ణయం తీసుకున్న హైకోర్టు నిర్ణయాన్ని గౌరవించి అన్ని పత్రికలకు అన్ని మీడియాలకు సమాన విలువలను ఇచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనస్సాక్షి శ్రీనివాస్, ఆర్టిఐ నిఘ పేపర్ నెమ్మది వెంకటేశ్వర్లు, మీడియా టుడే పేపర్ వీరబాబు, సూర్య ఛానల్ శ్రీనివాస్, తెలంగాణ టైమ్స్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు చేయండి

- పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి
- అధికారులకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కే. శశాంక ఆదేశాలు

ఇబ్రాహీంపట్నం , విశాల భారతి:. ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో విఐపిలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. త్రాగునీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వేదికను అందంగా అలంకరించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ ను ఆదేశించారు. స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ. కృష్ణారెడ్డి,జిల్లా అధికారులు , పోలీసు శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా విద్యుత్ అధికారి నరేష్
- సిబ్బందికి సేఫ్టీ జాకెట్స్ పంపిణీ

దోర్నకల్, విశాలభారతి: విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మహబూబాబాద్ జిల్లా అధికారి నరేష్ అన్నారు. దోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తొర్రుర్ డివిజన్ పరిధిలోని దోర్నకల్ నియోజక వర్గం లోని మరిపెడ, చిన్నగూడూరు, దంతాల పల్లి, నర్సింహుల పేట మండలాలకు చెందిన విద్యుత్‌శాఖ ఓ అండ్ స్టాఫ్ తో విద్యుత్ ప్రమాదాలపై, పొలంబాట, విద్యుత్ అంతరాయల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తొర్రుర్ డి ఈ మధుసూదన్, మరిపెడ సబ్ డివిజన్ ఎడిఈ లోక్ నాద్ రెడ్డి,నెల్లికుదురు ఏడిఈ పాపిరెడ్డి, ఏఈలు, సబ్ ఇంజనీర్ లు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్లు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మేయర్

బోడుప్పల్, విశాలభారతి: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మరియు కమిషనర్. సంబంధిత అధికారులు. పాల్గొని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారుల సమక్షంలో స్వీకరించారు. వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్వీకరించబడిన దరఖాస్తులు మొత్తం 11 ఇందులో ఇంజినీరింగ్ విభాగానికి చెందినవి 10 మరియు ఒకటి మేడిపల్లి తహశీల్దార్ కార్యాలయానికి సంబంధించినవి.

మేలుకో హిందూ మేలుకో

- కార్పొరేటర్ కల్లెం నవ జీవన్ రెడ్డి

ఎల్బీనగర్ విశాలభారతి: బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా నేడు హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి హిందూ ధర్మ రక్ష సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన ఆందోళనలు పక్క దారి పట్టించి హిందువులనే లక్ష్యంగా చేసుకుని వందల మంది హిందువులను హతమార్చడం, అత్యాచారాలు చేయడం, హిందువుల ఇళ్లను దేవాలయాలను ధ్వంసం చేయడం అనేది దారుణమని. హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ , సంఘాల నాయకులు , భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

మరిపెడ, విశాలభారతి: ఆగస్టు 12, 2024, సోమవారం రోజున మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య ఆర్ బీఎస్కే, రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ గారు ఈ సీజన్లో వచ్చేటువంటి జబ్బులను ఎదుర్కోవాల్సినటువంటి విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. తదుపరి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు ఆరోగ్య పరీక్షలు చేయించారు. విద్యార్థుల ఎత్తులు మరియు బరువుల కొలతలు తీసుకున్నారు. అనారోగ్యంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులను గుర్తించి తగు మాత్రలు ఇచ్చారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న విద్యార్థులను మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత రావు, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఏఎన్ఎం కళ్యాణి, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, జహీదా, సురేష్, బాబురావ్, రాజకుమారి, మంజుశ్రీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల కల సాకారం చేయటానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే అరెకాపూడి గాంధీ

శేరిలింగంపల్లి,విశాలభారతి ; శేరిలింగంపల్లి నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల కల సాకారం చేయటానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ పేర్కొన్నారు.టీయూడబ్ల్యూజె ఐజేయూ శేరిలింగంపల్లి నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఎమ్మెల్యేగా ఎన్నికైన గాంధీని సన్మానించారు.అదేవిధంగా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొండా విజయ్ మాట్లాడుతూ చందానగర్ సర్వే నంబర్ 174 లో ఒక ఎకరా భూమిని కేటాయింపజేసినందుకు జర్నలిస్టుల అందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఆ స్థలంలో ఇళ్ళు నిర్మించి ఇచ్చేలా చొరవ చూపాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే పాత్రికేయుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గాంధీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం జర్నలిస్టుల సొంత ఇంటి కలను సాకారం చేయటానికి అడుగులు వేస్తున్నారని,ఇప్పటికే ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిని ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించి పలు దఫాలుగా చర్చించి ముందుకు వెళ్తున్నారని అన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీమ్ పాషా, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు కొండా విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు అశోక్ యాదవ్,ప్రణయ్ ముదిరాజ్, డి.శ్రీనివాస్,మల్లేష్,కోశాధికారి వరుణ్,జాయింట్ సెక్రటరీలు సాద నరేష్,ప్రవీణ్,గోవర్ధన్ రెడ్డి, నాగరత్నం,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ యాసిన్ క్రమ శిక్షణ కమిటీ కన్వీనర్ మాధవ రెడ్డి,క్రమ శిక్షణ కమిటీ కో కన్వీనర్ దూపం ప్రసాద్,సభ్యులు శంకర్ స్పోర్ట్స్ కమిటీ మెంబెర్స్ అనిల్ రెడ్డి,జయరాం,ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు రమేష్, శంకర్,నర్సింహ్మ,మహేందర్, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి

పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి: కాలనీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని నరేంద్ర కాలనీలో రహదారులను, పిఎన్ఆర్ కాలనీ, సాయి అంబికా కాలనీలలో చేపడుతున్న మంచినీటి పైపులైన్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే వాటికి సార్థకత చేకూరుతుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజిఎం చంద్రశేఖర్, కౌన్సిలర్ కృష్ణ, అమీన్ పూర్ మున్సిపల్ ఏఈ ప్రవీణ్, కొ అప్షన్ సబ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

కోట్లతో చేసిన అభివృద్ధి మూన్నాళ్ల ముచ్చటే

- చక్రాలకు రబ్బరు తొడుగులు లేకే సమస్య
- పట్టించుకోని అధికారులు

పినపాక, విశాలభారతి: దమ్ము చక్రాల తాకిడికి కోట్లు ఖర్చుచేసి అభివృద్ధి పరిచిన రోడ్లు ఛిద్రమవుతున్నాయి. వేసిన రహదారులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. కేవలం రైతులకు అవగాహన లేక రోజూ పొలాలకు దమ్ము చక్రాలు తగిలించుకొని ట్రాక్టర్‌పై వెళ్తుండడంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. మరోపక్క వర్షాకాలం కావడంతో నీటి ఎద్దడి తట్టుకోలేక రోడ్లు కుంగిపోతున్నాయి. మండలంలోని పాతరెడ్డిపాలెంలో సోమవారం నాడు ఆ రహదారి వెంట వస్తున్న పెర్టిలైజర్ లారీ రెండు అడుగుల లోతున దిగబడిపోయి వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగింది. అధికారులు అటు రైతులకు అవగాహన కల్పించ డంతోపాటు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోతే రోడ్లు గోతులమయంగా మారుతున్నాయి. మండలంలోని గ్రామాల్లో రైతులు మాగాణి సాగు చేస్తుంటారు. వరి పంట వేయాలంటే ముందుగా పొలాన్ని తడిపి దమ్ము చక్రాలతో దున్నాల్సి ఉంది. ఇందుకు ట్రాక్టర్లకు ఇనుప చక్రాలను అమర్చి రోజూ రైతులు తారు, సిమెంట్ రోడ్ల మీదుగా పొలాలకు వెళ్తుంటారు. దీంతో రోడ్లపై గీతలు పడడంతోపాటు గుంతలు ఏర్పడి ధ్వంసమవుతున్నాయి. ప్రధానంగా రైతులు ఇనుప చక్రాలకు రబ్బరు తొడుగులు అమర్చి నడిపితే రోడ్లు దెబ్బతినే అవకాశం ఉండదు. అవగాహన లేక రైతులు ట్రాక్టర్లు నడపడంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మిస్తున్న రోడ్లు మూన్నాళ్లకే ధ్వంసమవుతున్నాయి. దీంతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసిన ఏడాదికే రోడ్డు మరమ్మతులకు గురవుతోంది. ట్రాక్టర్ల తాకిడికి ఇప్పటికే మండలంలోని కొన్ని రహదారులు అధ్వానంగా మారాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు దమ్ము చక్రాలకు రబ్బరు తొడుగులు వేసుకునేలా చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్

కరకగూడెం, విశాలభారతి: మీసేవ కేంద్రాలను సోమవారం కరకగూడెం తహసిల్దార్ నాగప్రసాద్ అకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల పరిధిలో మూడు మీసేవ కేంద్రాలు ఉండగా వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ సేవ కేంద్రంలో ధృవీకరణ పత్రాలు ఏమైనా నవోదయ ఉంటే వెంటనే తమ దగ్గరికి తీసుకురావాలని అన్నారు. తమ దృష్టికి తీసుకురాకుండా ఉంటే వారిపై చట్టరీత్యా శిక్షలు విధించబడును. ప్రభుత్వం నిర్ణయించిన ధర లను మాత్రమే తీసుకోవాలని అని అన్నారు. స్వికరదారుడు నుంచి ఎక్కువ ధర తీసుకున్నట్టు ఫిర్యాదులు వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హుస్సేన్, జూనియర్ అసిస్టెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యం పాలైన బాలరాజు కు బాల్య మిత్రుల చేయూత

మేడిపల్లి,విశాలభారతి: ఇటీవల పెరాలసిస్ తో అనారోగ్యం పాలై మంచాన పడి నడవలేని దీనస్థితిలో ఉన్న గూడూరు కు చెందిన అంకర్ల బాలరాజుకు తోటి బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు అంకర్ల బాలరాజు కు బాల్యమిత్రులు. కలర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రూప్ లోని మిత్రుల విరాళాలు ద్వారా సేకరించి ₹ 20000/ రూపాయల నగదు, మరియు ఒకరు నెలకు సరిపోయే బియ్యము, కిరాణ వస్తువులను బాలరాజ్ ఇంటికి వెళ్లి కలర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మిత్రులు అందజేశారు. విరాళాలు అందజేసిన మిత్రులకు బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుదినం తెలుగు దినపత్రిక ఎడిటర్ మంద స్వామి దాస్ గుజ్జ శ్రీనివాస్, సాదునేని శ్రీనివాస్, నిలం పురుషోత్తం వెంకటేష్, ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.